SAS GOVERNMENT DEGREE COLLEGE
NARAYANAPURAM

# Department of Telugu

## CERTIFICATE COURSE –TELUGU IN COMPUTERS

Add on / Certificate programs offered during the year 2022-23

Scanned with ACE Scanner

S.A.S. GOVERNMENT DEGREE COLLEGE
NARAYANAPURAM, WEST GODAVARI DISTRICT-534411
(AFFILIATED TO ADIKAVI NANNAYA UNIVERSITY, RAJAMAHENDRAVARAM)
Phone: 08818 252189, E-mail: narayanapuram.jkc@gmail.com

DEPARTMENT OF TELUGU

# CERTIFICATE COURSE ON "TELUGU IN COMPUTERS"

COURSE INSTRUCTOR

Dr Konda Ravi




ACADEMIC YEAR 2022-23

Scanned with ACE Scanner

# CERTIFICATE COURSE AT A GLANCE

S.A.S. GOVT. DEGREE COLLEGE * NARAYANAPURAM, W.G. DT. *

1. TITLE OF THE COURSE : Telugu in Computers
2. LEVEL OF THE COURSE : UG
3. NAME OF THE INSTRUCTOR : Dr Konda Ravi
4. DURATION OF THE COURSE: 40 days
5. DATE OF COMMENCEMENT : 23-01-2023
6. DATE OF CLOSURE : 15-03-2023
7. TIME OF CONDUCT OF THE CLASSES: 4:00 PM – 5:00 PM
8. NUMBER OF STUDENTS ENROLLED FOR THE COURSE:35
9. NUMBER OF STUDENTS COMPLETED THE COURSE: 33
10. ASSESMENT CRITERION : EVALUATION TEST

Scanned with ACE Scanner

GOVT. DEGREE COLLEGE
★ NARAYANAPURAM, W.G.Dt. ★

# CONTENTS

1. Minutes of the Departmental meeting
2. Permission letter to the principal
3. Proceedings of the principal
4. Notice for the Certificate course
5. Objectives of the course
6. Course outcomes
7. Syllabus
8. List of the students enrolled for the course
9. Attendance particulars
10. Question paper
11. Valued script
12. Photographs of conducting the classes
13. Model certificate
14. Report on the Certificate course

Scanned with ACE Scanner

SAS GOVT. DEGREE COLLEGE * NARAYANAPURAM W.G.D. *




Incharge
Department of Telugu
SAS GOVERNMENT DEGREE COLLEGE
NARAYANAPURAM-534 406

Scanned with ACE Scanner

# PERMISSION LETTER FOR CERTIFICATE COURSE

SAS GOVT. DEGREE COLLEGE ★ NARAYANAPURAM ★

NARAYANAPURAM,

Dt.06-1-2023

From
The In-charge,
Department of Telugu,
SAS GDC,
Narayanapuram.

To
The Principal,
SAS GDC,
Narayanapuram.

Sir,

Sub: Department of Telugu ,SAS Govt. Degree College, Narayanapuram-Conduct of Certificate course Telugu in Computers - Accordance of permission requested-Reg.

Ref: Minutes of the departmental meeting dated 05-01-2023

****

Adverting to the subject, I wish to submit to your kind self that the Department of Telugu is planning to conduct a Certificate course in **"Telugu in Computers** for the students of our college as well as the general public . A resolution was passed to this effect in the Departmental meeting dt 05-01-2023., Hence I request you to kindly accord permission to conduct the same from 23-01-2023 onwards.

Thanking you sir. Yours faithfully

Enclosures

1. A xerox copy of the minutes of Departmental meeting dt. 05-01-2023
   A copy of syllabus
2. Blue print of the Execution of the course

Incharge
Department of Telugu
SAS GOVERNMENT DEGREE COLLEGE
NARAYANAPURAM-534 406
Department of Telugu

Scanned with ACE Scanner

# PROCEEDINGS OF THE PRINCIPAL, SAS GOVT. DEGREE COLLEGE,NARAYANAPURAM.

SAS GOVT. DEGREE COLLEGE NARAYANAPURAM, W.G.DT.

DATE : 09-01-2023

To

The In-charge,

Department of Telugu,

SAS GDC

Narayanapuram .

Sir/Madam,

Sub: SAS Govt. Degree college, Narayanapuram- Conduct of certificate course Telugu in Computers– Permission accorded- Reg.

Adverting to the subject, I here by draw the kind attention of the in-charge of department of Telugu of this college ,that a decision was taken in the staff council meeting after much discussions and deliberation to approve and accord permission for the conduct of a certificate course " Telugu in Computers" with duration for the general public as well as the students of our college from dt. 23-01-2023

You are further instructed to make all the necessary preparations and arrangements for the commencement of the course on dt . 23-01-2023

PRINCIPAL

PRINCIPAL
SAS GOVT. DEGREE COLLEGE
NARAYANAPURAM
West Godavari District.
Pin: 534 406, Andhra Pradesh

Scanned with ACE Scanner

# NOTICE

NARAYANAPURAM

Dt. 11-01-2023

All the students of SAS Govt. Degree college, Narayanapuram are hereby informed that the Department of Telugu is intending to conduct a certificate course Telugu in Computers " from 23-01-2023 onwards . The required permission from the honourable Principal of the college has been obtained. Hence the students who are interested in enrolling themselves for the course may please contact the in-charge of the department for further details on or before dt. 18-01-2023

Principal

In-charge of the dept.

Incharge
Department of Telugu
SAS GOVERNMENT DEGREE COLLEGE
NARAYANAPURAM-534 406

Scanned with ACE Scanner

SAS GOVT. DEGREE COLLEGE * NARAYANAPURAM W.G.DT. *

**ఒకే ఒక్క మాట........!**

కంప్యూటర్లో తెలుగు (తెలుగు కంప్యూటర్ లిపి, ఈ పత్రికలు, సైట్లు)

అన్న ఈ చిన్న పుస్తకం కొన్ని నియమ నిబంధనలకు లోబడి రాసిన పుస్తకం. 2018లో APSCHE వారు రీస్ట్రక్చరల్ కోర్సులలో భాగంగా ప్రారంభించిన బి. ఏ. ఫంక్షనల్ తెలుగులో ఒక పేపర్ Fundamentals in Telugu Technology (FITT). ఆ పేపర్ కి సంబంధించిన సమాచారాన్ని అంతర్జాలం ద్వారా విద్యార్థులు సేకరించుకోవడం కష్టంగా ఉండడంతో వాలి కోసం తయారు చేసినటువంటి మెటీరియల్ కాబట్టి ఈ పుస్తకంలో విద్యార్థులకు అవసరమైనంత మేరకే సమాచారం ఉంటుంది. ఇందులోని సమాచారమంతా దాదాపుగా అంతర్జాలం నుంచి సేకరించినదే. కాబట్టి అంతర్జాలంలో ఆయా సమాచారాలను ఉంచిన వారందరికీ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పరిశోధనా స్థాయిలో లోతుగా అధ్యయనం చేసే వారికి ఈ పుస్తకం సంతృప్తి కలిగించలేకపోవచ్చు కానీ విద్యార్థులకు కావలసిన ప్రాథమిక సమాచారాన్ని మాత్రం తప్పక అందిస్తుంది.

Scanned with ACE Scanner

S.A.S. GOVERNMENT DEGREE COLLEGE
(AFFILIATED TO ADIKAVI NANNAYA UNIVERSITY, RAJAMAHENDRAVARAM)
Phone: 08818 252189, E-mail: narayanapuram.jkc@gmail.com
NARAYANAPURAM, W.G DISTRICT-534406

## Department of Telugu

**2022-23**

**Course Objectives**:

Computers are a necessary device in our daily life today. The usefulness of the computer is indisputable. It can solve the problems of the human from the numerical subtle and the difficult and difficult problems. Today, the emphasis is on working with computer system in every field of the country. Reservation of any city of bus, railway and airplane is possible by any city from computer. Computers for banks have really proved to be a boon. With the help of computer, the balance sheet of a month can be prepared only in a few hours. In this connection Telugu language also to be in the part of technology.UG students will learn the competence Telugu skills in Computers.

**Course Outcomes:** · A working knowledge of the Computers using Telugu Language at the outset. · Learning soft skills, professionalism, self confidence, and networking are some of the other take-away.

**Teaching Methodology:** Classes will be interactive with personal inputs

Incharge
Department of Telugu
SAS GOVERNMENT DEGREE COLLEGE
NARAYANAPURAM-534 406

Scanned with ACE Scanner

S.A.S. GOVERNMENT DEGREE COLLEGE
(AFFILIATED TO ADIKAVI NANNAYA UNIVERSITY, RAJAMAHENDRAVARAM)
Phone: 08818 252189, E-mail: narayanapuram.jkc@gmail.com
NARAYANAPURAM, W.G DISTRICT-534406
Department of Telugu

## (CERTIFICATE COURSE ,TELUGU IN COMPUTRES)

**Certificate Course**

**Syllabus**

**2022-23**

The popularity of the computer is increasing day by day. Computer is a man-made device, whose work is computing and computing. It can solve the problems of the human from the numerical subtle and the difficult and difficult problems.today, the emphasis is on working with computer system in every field of the country. Reservation of any city of bus, railway and airplane is possible by any city from computer. Computers for banks have really proved to be a boon. With the help of computer, . In this connection Telugu language also to be in the part of technology.

| Topic | Name of the topic | Duration |
|---|---|---|
| Topic-I | **Definition and types of computers** | |
| Topic-II | **Telugu fonts, key board, designs, software's** | |
| Topic-III | **Telugu web channels, media, email, blogs ,Wikipedia ,etc** | |
| Topic-IV | **Whats app, Facebook, twitter etc** | |

Scanned with ACE Scanner

**S.A.S. GOVERNMENT DEGREE COLLEGE**
(AFFILIATED TO ADIKAVI NANNAYA UNIVERSITY, RAJAMAHENDRAVARAM)
Phone: 08818 252188, E-mail: narayanapuram.jkc@gmail.com
NARAYANAPURAM, W.G DISTRICT-534406

**Department of Telugu**

## విషయ సూచిక

1. కంప్యూటర్ - తెలుగు లిపి - 4
2. కంప్యూటరులో తెలుగు - 5
3. కంప్యూటరులో తెలుగు రాయడం - 5
4. తెలుగు ఫాంట్లు - 6
5. ఈ తెలుగు ప్రచారం - 9
6. తెలుగు e - పత్రికలు, బ్లాగ్ లు - 9
7. తెలుగు వెబ్సైట్ లు - 10
8. అంతర్జాలంలో తెలుగు పత్రికలు - 11
9. తెలుగులో ఈ పత్రికలు - 13
10. తెలుగు వికీపీడియా - 17
11. ఈ మెయిల్/ వేగు / విద్యుల్లేఖ - 21
12. సోషల్ నెట్వర్కింగ్ సర్వీస్ (SNS) - 21
13. జాల విహారిణి (వెబ్ బ్రౌజింగ్) - 22
14. ఇన్పుట్ పద్ధతి(ఇన్పుట్ మెథడ్) - 24
15. కీబోర్డు - 25
16. వాట్సాప్ - 25
17. ఫేస్ బుక్ - 26
18. ట్విటర్ - 26
19. బుక్ కవర్ పేజ్, డిజైనింగ్ - 27

Scanned with ACE Scanner

## కంప్యూటర్ - తెలుగు లిపి

కంప్యూటర్లో తెలుగు చరిత్ర 19 శతాబ్దం ఉత్తరార్థంలో మొదలైంది. 1976 నాటికి ఏ భారతీయ భాష కూడా కంప్యూటర్లో లేదు. మొదటిసారిగా డా॥ రేమెళ్ళ అవధానిగారికి తెలుగును కంప్యూటరీకరించాలనే ఆలోచన వచ్చింది. డా॥ రేమెళ్ళ అవధాని తన మిత్రులతో కలిసి ఆరు నెలలు కృషి చేసి తెలుగు భాషకి ప్రత్యేకమైన కోడ్ను తయారుచేసి తెలుగును మొదటిసారిగా కంప్యూటర్లోకి ప్రవేశపెట్టాడు. అప్పట్లో తెలుగు ఫాంట్లు, యూనికోడ్లు లేవు. ఒక ప్రత్యేక పద్ధతిలో తెలుగును రాసేవారు. ఆ విధంగా 1976 లో భారత దేశంలో కంప్యూటరులోకి ఎక్కిన మొట్టమొదటి భారతీయ భాష తెలుగే. అప్పట్లో తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షుడు వావిలాల గోపాల కృష్ణయ్య అభినందిస్తూ రాసిన 'కంప్యూటర్లో తెలుగు' అనే వార్త దేశవ్యాప్తంగా సంచలనం కూడా సృష్టించింది. ఐ.ఆర్.సి చానెళ్ళలో చర్చలతో తెలుగు మొదలై తర్వాత అది యాహూ గ్రూపులలో కొనసాగింది. అ తరువాత తెలుగు యాహూ గ్రూపులను, గూగుల్ గ్రూపులను దాటి వెబ్సైట్లు, బ్లాగుల్లోకి ప్రవేశించింది. ఆ తరువాత ఇతర సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి వాటి లోకి విస్తరించింది. తెలుగు ఫాంట్లు అందుబాటు లోకి రాక మునుపు తెలుగు సైట్లు ఇంగ్లీషు లిపిలో ఉండేవి. ఈమెయిలింగు లిస్టులు రోమను లిపిలో తెలుగు భాషలో సాగేవి. వాటికి ఉదాహరణ "తెలుసా లిస్ట్". ప్రసిద్ధ తెలుగు కావ్యాలు, కావ్యఖండికలను వెబ్సైట్లలో ప్రచురించేవారు. వాటికి ఒక ఉదాహరణ: "సంకా రామకృష్ణ". తరువాత కాలంలో వీటిని తెలుగు లోకి తెలిగ్గా మార్చే వీలు ఉన్నప్పటికీ వాటిని అలాగే రోమను లిపి లోనే కొనసాగించడంతో ఆ సైట్లకు చారిత్రిక విలువ చేకూరింది.

## కంప్యూటరులో తెలుగు

తెలుగు భాషకు ఆధునిక హోదా రావాలంటే, కంప్యూటరులో తెలుగు ఉండాలన్నది అందరూ ఒప్పుకొనే విషయమే! మౌలికంగా తెలుగు కంప్యూటరుకు అనుగుణంగా ఉంది అనడానికి, మూడు మెట్లు కచ్చితంగా ఎక్కాలి. అవి

1. కంప్యూటరు, మొబైళ్ళలో తెలుగు చూడడం, వ్రాయడం
2. ఇంటెర్నెట్ లో తెలుగు సమాచారం
3. తెలుగులో కంప్యూటర్లు, ఉపకరణాలు

ఈ మూడు సోపానాలు పూర్తి చేసుకున్న తెలుగు భాష ఇప్పుడు పూర్తి స్థాయి కంప్యూటరు భాషే. తెలుగు పదాలను కంప్యూటరుకిస్తే అది మనకా మాటలు చదివి వినిపించడం (టెక్స్ట్ టు స్పీచ్), మనం మాట్లాడిన మాటలను లిపిబద్ధం చేయటం (స్పీచ్ టు టెక్స్ట్), ఫోటోలో ఉన్న పదాలను లిపిబద్ధం చేయటం (ఇమేజ్ టు టెక్స్ట్) మనం వ్రాసిన పాఠ్యంలో ఉన్న తప్పొప్పుల పరిశీలన (స్పెల్ చెక్), ఒక పదాన్ని సంబంధిత పాఠ్యాలలో వెతికి చూపించటం (సెర్చ్ ఇంజన్) మొదలైనవి అన్నీ ఉన్న తెలుగు ప్రస్తుతం కంప్యూటర్లో ఆంగ్లానికి ఏ మాత్రమూ తీసిపోదు.

SAS GOVT. DEGREE COLLEGE

Scanned with ACE Scanner

## కంప్యూటర్లో తెలుగు రాయడం

కంప్యూటరులో తెలుగులో రాయడం అనేది తెలుగు ఎదుర్కొన్న అతి పెద్ద సమస్యల్లో ఒకటి. తెలుగు రాసేందుకు అనుగుణమైన పరికరాలు, కీబోర్డు, లేఔట్లూ రావడంతో ఈ సమస్య పరిష్కారం కావడం మొదలైంది. తెలుగు టైపింగు నేర్చుకునే అవసరం లేకుండానే రోమను లిపిలో రాస్తే తెలుగు లోకి మార్చేసే పరికరాలు రావడం ఈ పరిష్కారాన్ని వేగవంతం చేసింది. రైస్ ట్రాన్స్లిటరేషన్ సిస్టమ్ అనేది తెలుగును తేలిగ్గా రాయగలిగే తొలి వ్యవస్థ. .రోమను లిపిలో తెలుగును రాస్తే తెలుగు లిపిలోకి లిప్యంతరీకరణ చెయ్యడం ఈ పద్ధతి ప్రత్యేకతవీటిలో 2002 సంవత్సరంలో విడుదల అయిన తెలుగువర్డ్ విండోస్ ప్లాట్‌ఫారమ్ తెలుగు భాష మద్దత్తు ఉన్న ప్రత్యేక వర్డ్ ప్రాసెసర్. దీనిని తయారు చేసినది పెండ్యాల రాంబాబు. ఇది ఫొనెటిక్, ఆపిల్, టైప్‌రైటర్ మొదలైన బహుళ కీబోర్డ్ లేఅవుట్‌లకు కూడా మద్దతునిస్తుంది.అలాంటి పరికరాల్లో ప్రముఖమైనది "పద్మ". ఈ పద్మ పరికరాన్ని తయారుచేసినది వెన్న నాగార్జున. ఈ పరికరాన్ని అప్పట్లో అందుబాటులో ఉన్న 'జియోసిటీస్.కాం' సైటులో పెట్టి అందరికీ ఉచితంగా వాడుకునేందుకు అందుబాటులో ఉంచాడు. ఒక పెట్టెలో రాయదలచిన పాఠ్యాన్ని రోమను లిపిలో రాసి మార్చమని ఒక బొత్తాన్ని నొక్కితే, తెలుగు పాఠ్యం కనిపించేది. ప్రస్తుతం ఈ పద్మ పరికరం oocities.org అనే సైటులో అందుబాటులో ఉంది. ఆ తరువాత 2006 మార్చిలో లేఖిని ఉనికి లోకి వచ్చింది. వీవెన్ (వీరపనేని వీర వెంకట చౌదరి) సృష్టించిన ఈ సైటు తెలుగులో రాయడానికి మరింత వీలు కల్పించింది. ఒక పెట్టెలో రోమను లిపిలో రాస్తూ ఉంటే కిందనే ఉన్న మరో పెట్టెలో అది తెలుగు లోకి మారుతూ కనిపిస్తుంది. అనేక సంవత్సరాలుగా ఈ సైటు కంప్యూటర్లో తెలుగు రాయడానికి ఉపయోగపడుతూ ఉంది.

2000కు ముందు ఉన్న కంప్యూటర్లలో చాలా వరకు తెలుగును సహజంగా చూపేందుకు సాంకేతికంగా సిద్ధంగా ఉండేవి కావు. తెలుగు కనబడాలంటే వాటి ఆపరేటింగ్ వ్యవస్థ సెట్టింగుల్లో కొన్ని సర్దుబాట్లు చేసుకోవలసి వచ్చేది. విండోస్ ఎక్స్.పి వచ్చాక అందులో తెలుగు యూనీకోడ్ ఫాంటు తోడ్పాటు వలన అప్పటి నుండి కంప్యూటర్లలో తెలుగు వేగంగా విస్తరించింది. ఎక్స్.పి ఆపరేటింగ్ వ్యవస్థలో తెలుగును చూపించే ఏర్పాటు ముందే ఉండేది. ఎలాంటి సెట్టింగులూ చేసుకోవాల్సిన అవసరం ఉండేది కాదు. గౌతమి ఫాంటు ముందే ఇమిడ్చి ఉండేది. అయితే, చాలామంది విండోస్ 95, 98 లే వాడుతూ ఉండేవారు కాబట్టి ఈ సమస్య 2007-08 వరకూ ఉంటూనే ఉండేది. ఈ సమస్య తీరిపోవడం అనేది తెలుగు వ్యాప్తిలో తొలి అడ్డంకి తొలగినట్లైంది. మ్యాక్, లినక్స్ లో కూడా తెలుగు ఖతులు అందుబాటులోకి వచ్చాయి .ఇంటర్నెట్ ఎక్స్ ప్లోరర్ ఆరవ కూర్పు నుంచి తెలుగు యూనీకోడ్ అందుబాటులోకి వచ్చింది.

## తెలుగు ఫాంట్లు

ఫాంట్లు ప్రధానంగా ప్రొప్రయిటరీ ఫాంట్లు, డైనమిక్ ఫాంట్లు, యూనికోడ్ ఫాంట్లు అనే మూడు రకాలుగా కనిపిస్తున్నాయి. ఈ మూడింటిలోను ఇప్పుడు మనం యూనికోడ్ని వాడుతున్నాం. మొదట్లో తెలుగు ఫాంట్లు యూనీకోడులో కాకుండా వేరే ఎన్‌కోడింగు పద్ధతుల్లో ఉండేవి. ఇవి ఉచితంగా లభించవు, కొనుక్కోవాలి. వీటిని డెస్క్ టాప్ పబ్లిషింగులో విస్తృతంగా వాడేవారు. ఇప్పటికీ వాడుతున్నారు. కొన్ని పత్రికల వారు ప్రత్యేకంగా వారు

SAS GOVT. DEGREE COLLEGE ★ NARAYANAPURAM W.G.DL. ★

Scanned with ACE Scanner

AS GOVT. DEGREE COLLEGE
AYANAPURAM, W.G.Dt.

తయారు చేసుకున్న ఫాంటులు వాడేవారు. ఆ పత్రికలు చదవాలంటే ఆ వెబ్‌సైట్లలో వాళ్ళ ఫాంట్లను పాఠకులు కంప్యూటర్లలోకి దించుకోవాల్సి వచ్చేది. యూనికోడ్ ఫాంట్ల రాకతో ఆ సమస్య తీరిపోయింది. అయితే ఆ తరువాత కూడా అనేక సంవత్సరాల పాటు పత్రికలు తమ స్వంత ఫాంట్లనే వాడడం చేత, ఆ సైట్లలో తెలుగు చూడాలంటే వారి ఫాంట్లను దించుకోక తప్పేది కాదు. మొదటి తెలుగు ఫాంటు పోతనను తిరుమల కృష్ణ దేశికాచారి సృష్టించాడు. అయితే ఇది ISO ఎన్‌కోడింగు ప్రమాణాలకు అనుగుణంగా లేనందున వెబ్‌పేజీల్లో వాడే వీలు లేకపోయింది. జివ్వాడి రమణ దాన్ని సవరించి తిక్కన 1.0 అనే పేరుతో విడుదల చేసాడు. కానీ అందులో కొన్ని తీవ్రమైన లోపాలు ఉండడంతో, దాన్ని చోడవరపు ప్రసాదు, జివ్వాడి రమణలు సవరించి తిక్కన 1.1 గా విడుదల చేసారు. మొదట్లో తెలుగు వెబ్‌సైట్లలో తెలుగు చూడాలంటే, ఆ సైటు నుండి ఫాంట్లను దించుకోవాల్సి వచ్చేది. ప్రతి సైటు అలా లింకు ఒకటి ఇచ్చేవారు. ఫాంటు దింపుకునే అవసరం లేకుండానే
తెలుగు చూడగలిగే తొట్టతొలి ఫాంటు తిక్కన 1.1 యే. ఆ తరువాత
దానికి మరిన్ని మార్పులు చేసి 1998 మార్చిలో తిక్కన 1.2 ను విడుదల చేసారు. భారత ప్రభుత్వ సంస్థ సిడాక్ కూడా కొన్ని ఫాంట్లను, టైపింగు తదితర ఉపకరణాలను తయారు చేసింది. విండోస్ ఎక్స్పి వచ్చే నాటికి బంగాళీ సంస్థ ఐకాంప్లెక్స్ అనే ఒక చిన్న సాఫ్టువేర్ ద్వారా తెలుగు యూనికోడ్ ఫాంటు ఒకటి (గౌతమి), తెలుగు ఇన్స్క్రిప్ట్ టైపింగు అందుబాటులోకి తెచ్చింది. విండోస్ విస్టా నుండి నేటి విండోస్ 10 వరకూ పూర్తి స్థాయిగా తెలుగుని చదువుకునే వెసులుబాటు ఇప్పుడు ఉంది. మొబైళ్ళలో కూడా తెలుగు కనపడటానికున్న అడ్డంకులన్నీ తొలగిపోయాయి. ఐఫోన్, ఐప్యాడ్ లో ఐఓఎస్ 4 నుండి తెలుగు లిపి(ఫాంట్) అంతర్నిర్మితంగా ఉండటం వలన తెలుగు చదువుకోవచ్చు. ఇంటర్నెట్లో  అందుబాటులో ఉన్న ఫాంట్లను జోడించి మరింత అందంగా తెలుగును చూడొచ్చు. తెలుగులో టైపు చేయడానికి మైక్రోసాఫ్ట్ వారి గౌతమి, స్వర్ణ, సంహిత, పోతన, వేమన, లోహిత్, తెలుగు, వాణి, అక్షర, సుగుణ, నందిని, రమణీయ, వజ్రం వంటి ఫాంట్లన్నీ ఉచితంగా మనకు లభిస్తాయి. Marshmallow కన్నా తక్కువ స్థాయి ఆండ్రాయిడ్ ఫోన్లలో తెలుగు కనపడదు. అయితే తెలుగు లేని కొన్ని స్మార్టు ఫోన్లలో (బ్లాక్ బెరీ వగైరా) ఒపెరామిని అనే ఒక అప్లికేషన్ను చేర్చి, బిటా మ్యాప్ ఫాంట్లు వాడి తెలుగును చూడొచ్చు. జిస్ట్ తెలుగు ఓపెన్ టైపు ఫాంట్లను మొదట్లో తెలుగు టైప్ చేయడానికి వాడేవారు. ప్రస్తుతం తెలుగులో ముద్రణా రంగంలో కొన్ని చోట్ల అను ఫాంట్లను, మిగిలిన అన్ని చోట్లా విస్తృతంగా యూనికోడ్ మాత్రమే వాడుతున్నారు.

## జిస్ట్ తెలుగు ఓపెన్ టైపు ఫాంట్

భారత ప్రభుత్వ సమాచార సాంకేతిక శాఖ కింద పనిచేస్తున్న C-DAC ద్వారా తయారైన ఫాంట్ల సమూహాన్ని జిస్ట్ తెలుగు ఓపెన్ టైపు ఫాంటు లంటారు .అమృత, ఆత్రేయ, చందన, దేవ, ద్రౌపది, గోల్కొండ, వెన్నెల వంటి దాదాపు డాక్ సంస్థ-వీటిని సి .రకాల ఫాంట్లు దీనిలో ఉన్నాయి 18 నిర్మించిన ISFOC ఫాంట్ల నుండి కూర్చారు . మొదట్లో సి-డాక్ వీటిని అమ్మకానికి వుంచింది.. ఆ తరువాత వాణిజ్యేతర ఉపయోగాలకు ఉచితంగా అందజేసింది. వీటి వాడుకకు షరతులుండడంతో వీటికి అంతర్జాలంలో అంత ఆదరణ లేదు. ఆ తరువాత C-DAC సిడాక్ 'సకలభారతి' యూనికోడ్ ఖతిని ఉచితంగా అందచేసింది.

Scanned with ACE Scanner

## అను ఫాంట్

1990లో యువ కంప్యూటర్ నిపుణుల బృందంచే స్థాపించబడిన సంస్థ అను ఇన్ఫోటెక్ (గతంలో అను గ్రాఫిక్ సిస్టమ్స్ అని పిలిచే వారు). ఫాంట్ డెవలప్‌మెంట్‌లో నిపుణుడైన ఇంజనీర్ ఎస్. మురళీ కృష్ణ నేతృత్వంలోని ఈ బృందం గత 18 సంవత్సరాలుగా అత్యధిక నాణ్యత గల భారతీయ భాషా ఫాంట్‌ల అభివృద్ధికి కృషి చేస్తూ ఉంది. ఈనాడు వార్తా పత్రికలు, వారపత్రికలు, టీవీ ఛానళ్లు, డి.టి.పి.లతో సహా ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం తెలుగు ప్రచురణ, ముద్రణ పరిశ్రమ యూనిట్లు, మరియు డిజిటల్ ప్రింటింగ్ యూనిట్లు అన్నీ దాదాపుగా అను తెలుగు ఫాంట్‌లను మాత్రమే ఉపయోగిస్తున్నాయి. ప్రియాంక, రవళి, వైభవ్, రేష్మ, శ్రావ్య, సౌమ్య, అపూర్వ, సునీత, త్రిపుర, వికాస్, రచన, రోహిణి అనే అనేక తెలుగు ఫాంట్లు ఇప్పుడు అను 7.0 లో ఉన్నాయి. అను ఇన్ఫోటెక్ తమిళం, కన్నడ, మలయాళం, హిందీ ఫాంట్‌లను కూడా అభివృద్ధి చేసింది. ఆయా రాష్ట్రాల్లో వాటిని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఇది లిప్యంతరీకరణ కాదు కాబట్టి ఈ సంకేతాలను, ఈ అక్షరానికి ఈ మీటలు అని గుర్తుపట్టే సాధన ఒక వారంలో నేర్చుకుంటే సరిపోతుంది. అను ఫాంట్స్ సాఫ్టువేర్ యూనికోడ్ కాదు కాబట్టి ఇది అన్ని చోట్లా అందరూ చదవడానికి సాధ్యపడదు. దీన్ని చదవడానికి, రాయడానికి ప్రత్యేక సాఫ్ట్ వేర్ దిగుమతి చేసుకోవాలి.

## యూనికోడ్

యూనికోడ్ అంటే యూనివర్సల్ కోడ్. యూనీకోడ్ అనగా సార్వత్రిక అంగీకృత ఖతి. ప్రపంచంలోని భాషల లిపులను నేరుగా కంప్యూటర్ స్క్రీన్పై కన్పించే విధంగా చేసే సాంకేతిక పరిజ్ఞానాన్నే యూనికోడ్ అంటారు. కంప్యూటర్లు ప్రధానంగా అంకెలతో పని చేస్తాయి కాబట్టి ఒక్కో అక్షరానికీ, వర్ణానికీ ఒక్కో సంఖ్యని కేటాయించి నిక్షిప్తం చేయాలి యూనీకోడ్ వాడుకకు ముందు, ఈ విధంగా సంఖ్యలని కేటాయించడంకోసం వందలకొద్దీ సంకేతలిపి )encoding) పద్ధతులు ఉపయోగించేవారుఏ ఒక్క పద్ధతిలోనూ . .చాలినన్ని వర్ణాలు ఉండేవికాదుప్రతీ అక్షరానికీ ఓ ప్రత్యేక సంఖ్యని యూనీకోడ్ అందిస్తుంది. ప్లాట్‌ఫామ్, ప్రోగ్రామ్, భాష ఏదైనా సరే వ్యాపార దిగ్గజాలైన ఆపిల్, HP, IBM, జస్ట్‌సిస్టమ్, మైక్రోసాఫ్ట్, ఒరాకిల్, SAP, సన్, సైబేస్, యూనిసిస్ వంటి అన్ని కంపెనీలు ఈ యూనీకోడ్ ప్రమాణాన్ని స్వీకరించాయి. ఆధునిక ప్రమాణాలైన XML, జావా లాంటి వాటికన్నిటికీ యూనీకోడ్ అవసరం. చాలా ఆపరేటింగ్ సిస్టములూ, అన్ని ఆధునిక బ్రౌజర్లూ ఇంకా అనేక సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులు ఇప్పుడు యూనికోడ్‌ని మద్దతు చేస్తున్నాయి. ఇప్పుడు తెలుగు భాషలో మంచి యూనీకోడు ఫాంట్లు అభివృద్ధి చేశారు. గతంలో ప్రింటింగ్ పనుల కొరకు పేజ్ మేకర్ ను, ఇండిజైన్ ను ఉపయోగించే సమయంలో తెలుగులో కేవలం అనుపమ ఖతి మాత్రమే ఉపయోగించేవారు. కానీ Quark Express 9 మొదలుకొని ఆతర్వాత వచ్చిన వెర్షన్స్ అన్నీ యూనీకోడ్ ఖతిని అంగీకరిస్తూ ఉండడంతో ఇప్పుడు యూనీకోడ్ ఖతిని విస్తృతంగా ఉపయోగించడం జరుగుతోంది. దాంతో అనుపమ 7.0 ఖతి దాదాపు మరుగునపడిపోయిందనే చెప్పవచ్చు. ఈ ఖతి (Font) ముఖ్యంగా వెబ్ సైట్ నిర్మాణంలో, ఈమెయిల్స్ పంపించడానికి ఉపయోగపడుతుంది. అంతేగాక మిగతా ఖతులకు ప్రత్యేకంగా సాఫ్ట్వేర్ కొని ఉపయోగించవలసి ఉంటుంది. కానీ యూనీకోడ్ ఖతిని మన కంప్యూటర్

GOVT. DEGREE COLLEGE
W.G.DT.

Scanned with ACE Scanner

యుగంలో ఈ సాలెగూడు (వెబ్) కంటే మరో మార్గంలేదనే ఉద్దేశ్యంతో ప్రారంభించబడిన వెబ్‌సైట్ ఇది.

తెలుగు పెన్నిధి. కామ్: భారతీయ విజ్ఞానం, ఆచార వ్యవహారాలు, జీవన విధానాలు, పురాణాలు, కొన్ని ఆధ్యాత్మిక గ్రంథాల్లోని విశేషాలు, పద్య శతకాలు, నీతికథలను తెలుగు వారికి అందిస్తున్న పెద్దనిధి ఈ వెబ్‌సైట్.

తెలుగు సాహిత్యం.కామ్: తెలుగు భాషాసాహిత్యాలలో రోజా ఓ కొత్తదనపు విశేషాన్ని అందించే వెబ్సైట్ ఇది.

తెలుగుబిడ్డ.కామ్: తెలుగుజాతి ఔన్నత్యాన్ని, ప్రాచీనతను, తెలుగు వారి జీవన విధానంలోని విశిష్టతను తెలుపుతూ వారిలో స్ఫూర్తిని, ఉత్తేజాన్ని కలిగించడానికి, నేనూ తెలుగువాడినేనని సగర్వంగా చెప్పుకోడానికి ఈ వెబ్ కనిపిస్తుంది.

తెలుగుబడ్డీస్.కామ్: ఎన్నో రంగాలలో కృషిచేసిన విభిన్న వ్యక్తుల గురించి తెలియజేసి తరతరాల వారికి ప్రేరణ అందించాలనే తాపత్రయంతో ప్రారంభించబడినది ఈ వెబ్సైట్ .

తెలుగుకిరణం.కామ్: సాహిత్యంతో పాటు విద్య, ఆరోగ్యం, విజ్ఞాన, విహార యాత్రల సమాహారం ఈ వెబ్.

తెలుగుదనం.కో.ఇన్: తెలుగు సంస్కృతిని, సంప్రదాయాలను గుర్తు చేస్తూ తెలుగు భాష గొప్పతనాన్ని నలుగురికీ పంచడానికి ప్రారంభింపబడిన ఈ వెబ్సైట్ ను ఆంధ్రప్రదేశ్లోని చీరాలనుంచి నిర్వహిస్తున్నారు. శ్రీ వలివేటి మురళీకృష్ణ వారి సహచరులతో కలిసి ఈ సైట్ ను నిర్వహిస్తున్నారు..

తెలుగుభాష.కామ్: 'తెలుగుభాషను ప్రేమించు, తెలుగువానిని గౌరవించు' అన్న నినాదంతో పాటు సాహిత్యంలో విభిన్నప్రక్రియలు ఈ వెబ్‌సైట్లో కనిపిస్తాయి.

తెలుగు భాషా సాహిత్యాల కోసం కృషి చేస్తున్న కొన్ని వెబ్‌సైట్లు మాత్రమే ఇవి. ఇవే కాకుండా ఇంకా తెలుగు వన్. కామ్, మాతృక తెలుగు గ్లోబల్. కామ్, న్యూ అవకాయ. కామ్ వంటి అనేక వెబ్‌సైట్లు అంతర్జాలంలో తెలుగు భాషా, సాహిత్యాల వ్యాప్తికి కృషి చేస్తున్నాయి.

## తెలుగులో బ్లాగులు, గ్రూపులు

అంతర్జాలంలో తెలుగు విస్తరణలో ప్రముఖమైన పాత్ర వహించింది బ్లాగులు. 2004 లోనే బ్లాగులు మొదలైనప్పటికీ, 2005 లో విస్తరించడం మొదలైంది. ఎవరికి వారే ఏ సహాయమూ అవసరం లేకుండా, సులువుగా స్థాపించుకోగలగడం బ్లాగుల విశిష్టత. సులువుగా ఉండడం దానికి తోడు బ్లాగుల్లో కొత్త పోస్టులు రాగానే చూపించే బ్లాగుల అగ్రిగేటర్లు రావడం బ్లాగుల వ్యాప్తికి మరింతగా దోహదం చేసింది.హైదరాబాదులో ఉండే కొందరు బ్లాగర్లు నెలకొకసారి కలిసి అంతర్జాల విశేషాల గురించి ముచ్చటించుకుంటూ ఉండేవారు. ఈ సమావేశాలు కొత్త ఆలోచనలకు, కొత్త అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేవి.హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయంలో జరిగిన ఒక సమావేశంలో ఈ - తెలుగు సంస్థకు బీజం పడింది. పుస్తక ప్రదర్శనలో ఒక స్టాలు పెట్టాలనే ఆలోచన రావడం, ప్రదర్శన నిర్వాహకులతో మాట్లాడి ఉచితంగా స్టాలు పొందే ఏర్పాటు చెయ్యడం, వీటికి బీజం పడింది కూడా హైదరాబాదు లోని కృష్ణకాంత్ పార్కులో జరిగిన బ్లాగరుల సమావేశంలోనే. తెలుగు బ్లాగుల కోసం ఒక అగ్రిగేటరు పెట్టాలనే ఆలోచన వచ్చింది కూడా ఈ సమావేశాల్లోనే. మొదటిగా వచ్చిన అగ్రిగేటర్లలో కూడలి, జల్లెడ, తేనెగూడు వంటివి ఉన్నాయి. ఆ తరువాత మరిన్ని వచ్చాయి. తెలుగు గురించిన సాంకేతిక సహాయం అందించేందుకు, తెలుగు బ్లాగులను, వికీపీడియాను అంతర్జాలంలో వ్యాప్తి చేసేందుకు గూగుల్ గ్రూపులను విరివిగా వాడుకున్నారు. తెలుగు వికీ, తెలుగు బ్లాగు వంటి పలు గ్రూపులను స్థాపించారు. ఈ గ్రూపులన్నిటిలోకీ "తెలుగు

Scanned with ACE Scanner

బ్లాగు" అనే గ్రూపు ఈ విషయంలో అన్నిటి కంటే ముందుంది. తెలుగు చదవడం, రాయడంలో ఉన్న సందేహాలను తీర్చడంతో పాటు బ్లాగులకు సంబంధించిన అనేక సందేహాలను ఈ గ్రూపులో తీర్చేవారు.

DEGREE COLLEGE

ఆ తరువాత యాహూ గ్రూప్స్ లో రచ్చబండ అనే ఒక సమూహం చాలా చురుకుగా ఉండేది. తెలుగు సాహిత్యం గురించి, సాహితీకారుల గురించీ పరిణతితో కూడిన చర్చలు జరుగుతూ ఉండేవి. కొందరు సాహితీకారులు ఇందులో సభ్యులుగా ఉండేవారు. కొన్నాళ్ల తరువాత ఈ యాహూ గ్రూపుకు, గూగుల్ గ్రూప్స్ లో ఒక మిర్రరు సమూహాన్ని సృష్టించారు. 2011 తరువాత దానిలో చురుకుదనం తగ్గి చర్చలు ఆగిపోయాయి. యాహూ సంస్థ 2020 లో గ్రూప్స్‌ను శాశ్వతంగా మూసివేయడంతో రచ్చబండ మూతబడింది.

## అంతర్జాలంలో తెలుగు పత్రికలు

ప్రధాన స్రవంతిలో వివిధ పత్రికలు ఉన్నట్టుగానే అంతర్జాలంలో కూడా వివిధ రకాలైన పత్రికలు అందుబాటులో ఉన్నాయి. వాటిని ఆరు విధాలుగా క్రోడీకరించవచ్చు. అవి 1. సాహిత్య పత్రికలు, 2. వార్తా పత్రికలు, 3. ఆరోగ్య పత్రికలు 4. రాజకీయ పత్రికలు 5. వీడియో పత్రికలు 6. స్థానిక పత్రికలు 7. పరిశోధనా పత్రికలు

1. సాహిత్య పత్రికలు:- ఇవి పూర్తిగా సాహిత్య అంశాల ప్రచురణకు ఉద్దేశించినవి. సాహిత్యాన్ని అంతర్జాలం ద్వారా పలువురికి అందుబాటులోకి తేవడం, ఔత్సాహిక రచయితలను, రచయిత్రులను ప్రోత్సహించడం వీటి ప్రధాన ఉద్దేశం. వీటిలో కొన్ని మొత్తం తెలుగు సాహిత్యానికి సంబంధించిన వైతే, కొన్ని ప్రత్యేక సాహిత్య ప్రక్రియలకు సంబంధించినవి. ఉదా: కథలను మాత్రమే ప్రచురించేవి. ఇందులో ఒక వర్గం పత్రికలు కేవలం ఆయా ప్రాంతాలకు సంబంధించిన సాహిత్యాన్ని, సాహితీ ప్రక్రియలను కూడా నిక్షిప్తం చేస్తున్నాయి.

ఉదా :- విహంగ, కౌముది, సారంగ, తెలుగుభాష. ఇన్, సుజనరంజని, తెలుగు థీసెస్.కామ్, తెలుగు సాహిత్య సముదాయిక. ఇన్ మొదలైనవి.

ఇటీవల కాలంలో కనిపిస్తున్న ఒక ధోరణి ఏమిటంటే ఒక రచయిత తన సొంత రచనలతో కూడిన వెబ్సైట్లను అందుబాటులోకి తేవడం. వీటిని సాహిత్య పత్రికలుగా చెప్పలేకపోయినా ఇవి కూడా సాహితీ పత్రికలలో ఓ భాగమే.

2. వార్తా పత్రికలు :- ప్రచురణ రంగంలో మాదిరిగానే అంతర్జాలంలో కూడా వివిధ రకాలైన వార్తా పత్రికలున్నాయి. . వీటిని కూడా దినపత్రికలు, వారపత్రికలు, మాసపత్రికలుగా వర్గీకరించవచ్చు. ఈ విభాగంలో అత్యధికం దినపత్రికల శ్రేణికి చెందినవే. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ప్రధాన శ్రేణి దినపత్రికల మాదిరి అన్ని రకాల వార్తలను అందించే అంతర్జాల పత్రికలు అరుదనే చెప్పాలి. చాలామటుకు అంతర్జాల పత్రికలు ప్రాధాన్యం కలిగిన అంశాలనో, టీవీలలో ప్రసారమయ్యే వార్తలనో లేదా ఆయా రాజకీయ పక్షాలకు సంబంధించిన అంశాలపైనో విశ్లేషణలు అందిస్తుంటాయి. పరిమిత వనరుల దృష్ట్యా ప్రధాన శ్రేణి దినపత్రికల మాదిరి పూర్తిస్థాయిలో వార్తలను అందించగలగడం అనేది అంతర్జాల పత్రికలకు సాధ్యం కాకపోవచ్చు. అంతర్జాల వార్తా పత్రికలకు ప్రభుత్వ గుర్తింపు లేకపోవడం పరిశీలించాల్సిన విషయం. తెలుగు వార్తా పత్రికల్లో మొదటగా అంతర్జాలంలో ప్రవేశించింది ఈనాడు. తొలుత ఈసైటులో వార్తలను కారెక్టర్ల రూపంలో కాకుండా, బొమ్మల రూపంలో ప్రచురించేవారు. ఆ తరువాత తమ

Scanned with ACE Scanner

ఆపరేటింగ్ సిస్టమ్ నుండి దిగుమతి చేసుకునే వీలు ఉండడం వల్ల ప్రస్తుతం యూనికోడ్ను అందరూ ఉపయోగించడం జరుగుతోంది. యూనీకోడ్ అన్ని భాషలకూ ఉంటుంది. కుడి నుండి ఎడమకు వ్రాసే ఉర్దూ, అరబిక్ భాషలకు కూడా యూనీకోడ్ ఖతిని ఉపయోగించవచ్చు. లోహిత్ తెలుగు, సుగుణ, సురవరం, మండలి, వందిని, సంహిత, వేమన, తెనాలి రామకృష్ణ, గురజాడ, ధూర్జటి, ఎన్ టి ఆర్, లక్కిరెడ్డి వంటి ఎన్నో యూనికోడ్ ఫాంట్లు ఇప్పుడు మనకు అందుబాటులో ఉన్నాయి.

ఇప్పుడు యూనికోడ్ లో మనక్కావలసిన తెలుగు అక్షరాలన్నీ టైపు చేయవచ్చు. అమ్మ అని టైపు చెయ్యాలంటే amma అని టైపు చేస్తే సరిపోతుంది. కానీ కీబోర్డు అంత సులువూ కాదు. కష్టమూ కాదు. Computer లేదా kampyutar అని టైపు చేస్తే తెలుగులో కంప్యూటర్ అని వస్తుంది. Ka అంటే క, kha అంటే ఖ వస్తుంది. అంటే ఇది మనం ఇంగ్లిషునే మరో రకంగా రాయడం అన్నమాట! ప్రతి కంప్యూటర్లో, మొబైల్లో ఇన్స్క్రిప్టు కచ్చితంగా ఎక్కడో ఇమిడి ఉంటుంది. భాషా అమరికలలో మార్పు చేసి ఇన్స్క్రిప్టు కీబోర్డును వాడవచ్చు. ఇన్స్క్రిప్టు (ఇండియన్ స్క్రిప్ట్) కీబోర్డు మొదట్లో కష్టంగా ఉన్నా తెలుగు (భారతీయ భాషల) కంటూ ప్రత్యేకించి రూపొందించబడింది కాబట్టి, అందులో కొన్ని సాంకేతిక సిద్ధాంతాల జోడింపు వలన మిగతా కీబోర్డులకన్న 25% తక్కువ మీటలను వాడి నిర్దుష్టంగా టైపు చేయవచ్చు. తెలుగు అజంత భాష కాబట్టి ఆ తత్త్వాన్ని గుర్తించిన కీబోర్డు ఇది. కుడి వైపు మీటలన్నీ హల్లు లైతే, ఎడమ వైపు మీటలన్నీ అచ్చులు. మనం టైపు చేసే అక్షరాల్లోని ప్రతి పదం కూడా ఒక కుడి వైపు మీట, ఒక ఎడమ వైపు మీట కలిపి తయారవుతుంది కాబట్టి రెండు చేతులకూ సమానమైన వత్తిడి కలుగుతుంది. హాయిగా టైపు చేయవచ్చు. పైగా ఈ అక్షరానికి ఈ మీటలు అని గుర్తుపట్టే సాధన ఒక వారంలో నేర్చుకుంటే జీవితాంతం ఏ ఇతర సాధనాల మీద ఆధార పడక్కరలేదు.

ఇవి కాక ఎన్నో ఇంటర్నెట్ సాధనాలు మనకందుబాటులో ఉన్నాయి. lekhini.org దాదాపు అందరికీ పరిచయమున్న టైపింగ్ సాధనం. Lekhini.org/inscript, lekhini.org/sarala కూడా వాడి ఆయా కీబోర్డులలో టైపు చేయవచ్చు. పై విధానాలన్నీ కూడా యూనికోడ్లో టైపు చేయడానికి వాడే విధానాలు.

## ఈ-తెలుగు ప్రచారం

అంతర్జాలంలో తెలుగును వ్యాప్తి చేసేందుకు ఈతెలుగు సంస్థ మార్గదర్శక కృషి - అంతర్జాలంలో తెలుగును వ్యాపింపజేసే లక్ష్యంతో కొందరు ఔత్సాహికులు .చేసింది2007 మే లో ఈతెలుగు - సంస్థను ఏర్పాటు చేసారు2008 ఏప్రిల్‌లో అధికారికంగా నమోదు చేసారు" .మీ కంప్యూటరుకు తెలుగొచ్చా?"అనే ప్రసిద్ధి గాంచిన ప్రశ్నతో సంస్థ తన ప్రచారం మొదలుపెట్టిందివివిధ ఆపరేటింగు వ్యవస్థలలో . తెలుగు కనబడేలా చేసుకోవడం ఎలా, తెలుగులో రాయడం ఎలా అనేవి చెబుతూ తెలుగుకు ప్రచారం కల్పించింది . అది చురుగ్గా పనిచేసిన సుమారు మూడేళ్ళ కాలంలో, ఉచిత కరపత్రాలతో, చిరుపొత్తాలతో పుస్తక ప్రదర్శనల వంటి ప్రదేశాల్లో క్షేత్ర స్థాయి ప్రచారం నిర్వహించిందివివిధ బ్లాగు కూడళ్ళకు ., వెబ్‌సైట్లకు, వికీపీడియాకు, అంతర్జాల సంబంధ సాంకేతిక సహాయం అందించే సైట్లకూ అది ప్రచారం కల్పించింది .2007లో వివిధ బ్లాగుల్లోని ప్రసిద్ధి గాంచిన టపాలను ఏరి కూర్చి, ఒక ఈ - పుస్తకంగా కూడా ప్రచురించింది.

Scanned with ACE Scanner

## తెలుగు e - పత్రికలు, బ్లాగులు, వెబ్ సైట్లు

అంతర్జాలంలో(ఇంటర్నెట్) ఎంతో సమాచారం తెలుగులో అందుబాటులో ఉంది. ఈనాడు,ఆంధ్రజ్యోతి, సాక్షి, సూర్య, ప్రజాశక్తి మొ॥ వార్తాపత్రికలు ఈమాట, భూమిక, వాకిలి, సారంగ, పొద్దు, సుజనరంజని, ప్రాణహిత, ప్రజా కళ లాంటి పత్రికలన్నీ ఇంటర్నెట్లో యూనికోడ్ తెలుగులో ఉన్నాయి. అరవై ఏడువేల వరకూ వ్యాసాలతో తెలుగు వికీపీడియా ఉంది. రెండు లక్షల పదాల నిఘంటువు (విక్షనరి), 32 పైచిలుకు నిఘంటువుల కలబోత ఆంధ్ర భారతిని అంతర్జాలంలో చూసుకునే సదుపాయం ఉంది. మూడు వేల బ్లాగుల ద్వారా ప్రపంచవ్యాప్త తెలుగువారు తమ భావాలను కవితలు, కథలు, ధారావాహికలు, బొమ్మలు, కార్టూన్ల ద్వారా పంచుకుంటున్నారు. తెలుగు, రచ్చబండ, తెలుగుమాట, తెలుగుపదం, పద్యసుబోధకం, సాహిత్యం, తెలుగుమాట, మొదలైన చర్చా వేదికలలో తెలుగు భాషకూ, సాహిత్యానికి సంబంధించిన చర్చలు జరుగుతూనే ఉన్నాయి. ఇక నేడు ఎందరో వాట్సాప్, టెలిగ్రాం, ఫేసుబుక్కులలో తెలుగులోనే రాస్తూ, మాట్లాడుతూ, చర్చిస్తూ ఉన్నారు. ఇదంతా ఏదో ఒక ప్రభుత్వ, ప్రయివేటు సంస్థ పనికట్టుకొని చెయ్యలేదు కదా! మామూలు జనాలే చేస్తున్నారు. అంటే- తెలుగు భాషకు ఇంటర్నెట్ లో ప్రాచుర్యం లేదు, తెలుగులో వ్రాస్తే ఎవ్వరూ చదవరు లాంటి మాటలన్నీ వట్టివే. అలాంటి మాటల్లో ఏ మాత్రం నిజం లేదు! కానీ ఈనాటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వ జాలగూళ్ళు (వెబ్సైట్లు), ప్రవాస తెలుగు సంఘాలవారి సైట్లు తెలుగులో లేవు.

### తెలుగు వెబ్సైట్లు

2000 దశాబ్దపు తొలి సంవత్సరాల్లో అంతర్జాలంలో తెలుగు వెబ్సైట్లలో పత్రికలు, గ్రూపులు, బ్లాగులు, మెయిలింగ్ లిస్టులు, ఇతర సామాజిక మాధ్యమాలు వగైరాలు ఉండేవి. 2004కు ముందు తెలుగులో వెబ్సైట్లు ఉన్నప్పటికీ స్వల్ప సంఖ్య లోనే ఉండేవి. 2003 డిసెంబరులో తెలుగు వికీపీడియా మొదలైంది. 2005 నుండి వికీపీడియా అభివృద్ధి మొదలైంది. గూగుల్ వారి ఆర్కుట్ సామాజిక నెట్వర్కింగు సైట్లలో మొదటిది. ఇది 2004 లో మొదలైంది. 2007 నాటికి ఆర్కుట్ ఇంటర్ఫేసును తెలుగులోకి అనువదించింది.

### తెలుగులో కొన్ని వెబ్సైట్లు

ఆంధ్రభారతి.కామ్: విభిన్న అంశాల వేదికైన ఆంధ్రభారతి తెలుగు భాషాభిమానులకు ఒక కరదీపిక. భాష, చరిత్ర, ఇతిహాసాలు, కావ్యాలు, శతకాలు, కవితలు, కీర్తనలు, ధార్మిక, దేశీ, బాల, వచన సాహిత్యం, నాటకాలు, లలిత కళలు మొదలైనవన్నీ 'ప్రముఖులు', 'అవి, ఇవి', 'మీ మాట' వంటి శీర్షికలతో ఈ సైట్లో నిర్వహింపబడుతున్నాయి. ప్రతి శీర్షికలో అంతర్విభాగాలు ఉన్నాయి.

ఇలా అన్ని అంశాలతో కూడుకొని విద్యార్థుల నుంచి ఉద్యోగార్థుల వరకు జ్ఞాన సముపార్జన చేయుగల వెబ్సైట్ ఇది. ఈ సైటును వాడపల్లి శేషతల్ప శాయి, కాలెపు నాగభూషణరావు నిర్వహిస్తున్నారు.

తేటగీతి. కామ్: తెలుగుభాష, సంస్కృతి, సంప్రదాయాలను విదేశాల్లో ఉన్న తెలుగు పిల్లలకు నేర్పించడానికి ఈ సాంకేతిక

Scanned with ACE Scanner

స్వంత ఫాంట్లతో ప్రచురించడం మొదలుపెట్టారు. అయితే వాడుకరులకు తెలుగు కనబడేవి కాదు చిక్కి బిక్కిరి కారెక్టర్లు కనబడేవి. ఆ సైటు నుండి ఫాంట్లను వాడుకరి కంప్యూటరు లోకి దించుకుంటే, అప్పుడు తెలుగు అక్షరాలు కనబడేవి. ఈ పద్ధతినే ఆంధ్రజ్యోతి వంటి ఇతర వెబ్‌సైట్లు కూడా అనుసరించాయి. యూనికోడ్ వచ్చాక ఈ సమస్య తీరిపోయింది. ఉదా: వెబ్ దునియా, టీవీ 24×7, ఏఎం. కామ్, కొమ్మినేని, ఇన్ఫో.

3. ఆరోగ్య పత్రికలు : ఆరోగ్యానికి సంబంధించిన వ్యాసాలను, చిట్కాలను అందించే అంతర్జాల పత్రికలు ఇటీవల కాలంలో మొదలయ్యాయి. 2010కి పూర్వం ఇలా ఆరోగ్యానికి సంబంధించిన పత్రికలు చాలా తక్కువగా ఉండేవి. నిపుణులైన వైద్యులు ఇటువంటి పత్రికలు నిర్వహిస్తే ఈ రంగంలో గల అపార అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం ఉంటుంది.

4. రాజకీయ పత్రికలు :- సాధారణంగా అంతర్జాలంలో ఉన్న అన్ని వార్తా పత్రికలు రాజకీయాలకు సంబంధించిన వార్తల్ని ప్రచురిస్తున్నాయి. అన్ని రాజకీయ పార్టీలు అంతర్గతంగా పార్టీలో జరిగే వ్యవహారాలను జనబాహుళ్యానికి చేర్చడానికి అంతర్జాల పత్రికలను ఏర్పాటు చేసుకున్నాయి. నిర్వహణ వ్యయం తక్కువ కావడంతో ఈ విధమైన పత్రికలు అంతర్జాలంలో ఆవిర్భవించాయి.

5. వీడియో పత్రికలు లేదా వెబ్ టీవీలు :- యూట్యూబ్, హోమియోలాంటి వీడియో పబ్లిషింగ్, బ్రాడ్‌కాస్టింగ్ వెబ్సైట్లు రాకతో ఈ రకమైన పత్రికలు, వెబ్ టీవీలు అందుబాటులోకి వచ్చాయి. వీడియోల సమూహంతో కూడి ఆయా వార్తలను, అంశాలను ప్రచురించడం వీటి ప్రత్యేకత. తెలుగు టీవీ ఛానళ్ళకు సంబంధించి కాకుండా కేవలం అంతర్జాలం ఆధారంగా కొనసాగుతున్న వీడియో పత్రికలు కొన్ని తెలుగులో అందుబాటులో ఉన్నాయి.

6. స్థానిక లేదా ప్రాంతీయ పత్రికలు :- ఒక ప్రాంతానికి సంబంధించిన సమాచారాన్ని, వార్తలను అంతర్జాలం ద్వారా బయటి ప్రపంచానికి తెలియ జెప్పటానికి ఉద్దేశించిన పత్రికలు ఇవి. బ్లాగింగ్ ఉపకరణాల వృద్ధి, సామాజిక - మాధ్యమాల విస్తృతితో అంతర్జాలంలో ఈ తరహా పత్రికలు కూడా వెలువడుతున్నాయి. ఈ రకమైన పత్రికల సంఖ్య వృద్ధి చెందే కొద్దీ స్థానిక చరిత్రలు, స్థానిక ఉద్యమాలు, సమస్యలు వార్తల రూపంలో బాహ్య ప్రపంచానికి తెలిసే అవకాశం ఉంటుంది. సంప్రదాయ దినపత్రికలు చొచ్చుకుపోలేని చోట నుంచి కూడా బాహ్య ప్రపంచానికి సమాచారం అందే వీలుంది.

7. పరిశోధనా పత్రికలు :

తెలుగు భాష, సాహిత్యంపై పరిశోధనలు రోజురోజుకూ పరిశోధనలు పెరుగుతున్న నేపథ్యంలో అనేక పరిశోధనా పత్రికలు కూడా ఆన్లైన్లో ప్రారంభమయ్యాయి. కాన్ఫరెన్స్‌లు, వర్క్‌షాప్‌లలో జరిగే అనేక పరిశోధనాంశాలను రీసెర్చ్ జర్నల్స్‌లో ప్రచురిస్తునారు. ఉదాహరణకు "శతావధాని" డా. రాంభట్ల పార్వతీశ్వర శర్మ 'ఔచిత్యం' (www.auchithyam.com) పేరుతో ఆన్‌లైన్ రీసెర్చ్ జర్నల్ 2020 అక్టోబర్ 25 నుంచి మాసపత్రికగా నిర్వహిస్తున్నారు. భావవీణ పత్రిక ఆన్ లైన్ తో పాటు ప్రింట్ మాధ్యమంలో కూడా నడుస్తోంది.

Scanned with ACE Scanner

## తెలుగులో e - పత్రికలు

తెలుగు సాహిత్యాన్ని ప్రచురిస్తున్న కొన్ని అంతర్జాల పత్రికల పేర్లు - ఈమాట, ఈ - తెలుగు పత్రిక, ప్రజాకళ, పొద్దు, కౌముది, తెలుగు సాహిత్య వేదిక, ప్రాణహిత, మాలిక, కదంబం, వాకిలి, సారంగ, గమనం, భూమిక, విహంగ, వనితా మాలిక, తెలంగాణా సోయి, తెలంగాణా టైమ్స్, కొత్తపల్లి, బాలవికాస్, తెలుగు టైమ్స్, తెలుగు జ్యోతి, సుజన రంజని, అరవైనాలుగు కళలు.కామ్, గో తెలుగు.కామ్, యామిని. కామ్, తెలుగు వెన్నెల. కామ్, తానా పత్రిక, ఆంధ్రా హెడ్ లైన్స్. కామ్ హంసిని, తెలుగు డయాస్పొరా మొదలైనవి.

పుస్తకం (http://pustakam.net)

ప్రపంచ సాహిత్యంపై పుస్తకప్రియుల వ్యాఖ్యానాన్ని తెలుగు, ఆంగ్ల భాషల్లో అందించే అంతర్జాల పత్రిక ఇది. పుస్తకప్రియత్వాన్ని చాటి చెప్పే ఎన్నో వ్యాసాలు ఇందులో చోటు చేసుకున్నాయి. దీని ముఖ్యోద్దేశం పాఠకులు తాము చదివిన పుస్తకాల గురించి అందరితో పంచుకోవడం. ఈ సైట్ 2009 జనవరి ఒకటిన ప్రారంభమైంది.

ప్రస్థానం(www.prasthanam.com)

ఇది సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సాహిత్యపత్రిక. తెలుగు సాహిత్యంతో పాటు భారతీయ భాషలలో వెలువడుతున్న సమకాలీన సాహిత్యాన్ని, దాంతో పాటే అంతర్జాతీయ సాహిత్య ధోరణులను కూడా ఎప్పటికప్పుడు పరిచయం చేయడానికి ప్రస్థానం ప్రయత్నిస్తుంది. స్థానిక విషయాలకు పెద్ద పీట వేసే ఈ పత్రిక వివిధ విషయాలపై కవులు, రచయితలు, పాఠకులు తమ రచనలు, అభిప్రాయాలను పంపితే ఈ పత్రిక ప్రచురిస్తుంది. ఎడిటర్ తెలకపల్లి రవి ప్రారంభించిన ప్రస్థానం పత్రిక 2002 అక్టోబర్ సంచిక నుంచి అంతర్జాలంలో కనిపిస్తుంది. సమగ్ర సాహిత్య త్రైమాసిక పత్రికగా ప్రస్థానం 2002 అక్టోబర్ - డిసెంబర్ లలో ప్రారంభమై 2007 ఏప్రిల్ నుంచి మాసపత్రికగా కొనసాగుతూ పాఠకాభిమానం సొంతం చేసుకుంది.

ఈమాట (www.eemata.com)

"సాహిత్యమంటే అభిమానం ఉన్నవారు, ప్రవాసంలో ఉన్న తెలుగువారి కోసం ఒక మంచి సాహిత్య పత్రికను స్వచ్ఛందంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా స్థాపించిన పత్రిక ఈమాట. లాభాపేక్ష లేకుండా, రాజకీయ వాదాలకూ వర్గాలకూ అతీతంగా, రచయితలకూ పాఠకులకూ స్నేహపూరితమైన వాతావరణంలో ఒక ఉమ్మడి వేదికగా మనగలగడమే ఈమాట లక్ష్యం." అన్నది ఈ మాట సంపాదకీయుల మాట. వెబ్ పత్రికలు అచ్చు పత్రికలకు ఏమాత్రం తీసిపోవు సరికదా ఒక్కోసారి వెబ్ పత్రికలు అచ్చు పత్రికలకన్నా అనేక విషయాల్లో ముందంజలో ఉంటాయి. అలాంటి పత్రికల్లో పేరెన్నికగన్నది ఈమాట. తెలుగు వెబ్ పత్రికల్లో వయసు రీత్యా, పరిణతి రీత్యా పెద్దది, గొప్పది ఈమాట పత్రిక. యూనికోడ్ ప్రాచుర్యంలోకి రాకముందే పుట్టిన ఈ పత్రిక కాలంతో పాటు రూపునూ, సాంకేతికతనూ మార్చుకుంటూ వస్తోంది. తెలుగు సాహిత్యానికి నెట్లో ఉన్న ప్రధాన వనరుల్లో ఈమాట ఒకటి. ఈమాట గ్రంథాలయంలో తెలుగు పుస్తకాలు డౌనులోడు కూడా చేసుకోవచ్చు. ఆంగ్లంలో ఎకడెమిక్ జర్నల్ తరహాలో ఈ పత్రికని

SAS GOVT. DEGREE COLLEGE * NARASAPURAM, W.G.Dt. *

Scanned with ACE Scanner

నడుపుతున్నారు. 1998 దీపావళి నాడు మొదలైన ఈ మాట పత్రికకు ప్రస్తుతం కొలిచాల సురేష్ నిర్వాహకులుగా ఉన్నారు.

SAS GOVT. DEGREE COLLEGE NARAYANAPURAM, W.G.DT.

సుజనరంజని (www.sujanaranjani.org)

సిలికాన్ ఆంధ్రా అసోసియేషన్ ఆఫ్ కాలిఫోర్నియా, US వారు నెలవారీ ఇంటర్నెట్ మ్యాగజైన్ గా "సుజనరంజని" ని తెలుగు భాషా సాహిత్యాల వ్యాప్తి కోసం ప్రారంభించారు. ఈ పత్రిక ప్రవాసాంధ్రుల చేతే కాకుండా స్థానికాంధ్రుల చేత కూడా చాలా ఆదరణ పొందింది. 2004 జనవరి నుండి ఈ పత్రిక ప్రచురితమౌతోంది. సుజనరంజని యూనికోడులోనే కాక, పి.డి.ఎఫ్‌గా కూడా లభిస్తుంది. వీరు తాము స్వయంగా తయారుచేసుకున్న సాఫ్టువేర్ వాడుతున్నారు. పత్రిక సంపాదకులు శ్రీ రావు తల్లాప్రగడ గారు తెలుగువారి జీవనం, సంస్కృతికి సంబంధించిన అనేక వ్యాసాలను ఈ పత్రిక ద్వారా అందిస్తునారు.

ప్రజాకళ (www.prajakala.org)

'ప్రజాస్వామిక సాహిత్యం పట్ల ఆసక్తి, ప్రేమా వున్న కొంతమందిమి మేము ఈ వెబ్ సైటు ప్రారంభించాలనుకున్నాము' అని ఈ సైట్ ప్రారంభించడం జరిగింది. అంతర్జాల తెలుగు పత్రికల్లో సాహిత్యానికి సరైన స్థానాన్ని కల్పించిన మంచి పత్రిక ప్రజా కళ. అక్టోబరు 2006లో ప్రారంభమైంది. తెలుగు సాహిత్యానికి ఒక అంతర్జాతీయ వేదిక ఏర్పడాలని, అనేక ప్రజాస్వామిక ఆకాంక్షలు సాహిత్యం ద్వారా వ్యక్తమై వెల్లివిరియాలని ఈ పత్రిక కోరుకుంటోంది.

కొత్తపల్లి (https://kottapalli.in/)

కొత్తపల్లి బాలల కోసం రూపొందించబడిన మాసపత్రిక. ఇందులో రచనలు చాలా వరకూ విద్యార్థులచే రచించబడతాయి. ఇది ముద్రిత, అముద్రిత (e-పుస్తకం) రూపాలలో అందుబాటులో ఉంటుంది. ఇది అనంతపురం నుంచి వెలువడుతున్న పిల్లల మాసపత్రిక. తెలుగు పిల్లలకు మానవీయ స్పర్శ ఉన్న కథలను, ఆటపాటలను, విద్య, విజ్ఞాన, వినోదాలను, పిల్లల స్వీయ దృక్పథంలో చేషరతుగా అందించడమే తమ లక్ష్యంగా పెట్టుకున్న ఈ పత్రికలో రచయితలు చాలామంది చిన్న పిల్లలే. ఈ పత్రికను 2008 నుండి నడిపిస్తున్నారు. కొత్తపల్లి ఒక సామూహిక ప్రయత్నం.

నెచ్చెలి (https://www.neccheli.com/)

నెచ్చెలి అమెరికా సంయుక్త రాష్ట్రాల నుండి వెలువడుతున్న తొలి తెలుగు అంతర్జాల మహిళా మాసపత్రిక ఇది. ఎటువంటి లాభాపేక్ష లేని ఈ పత్రికను 2019 జూలై 10న ప్రముఖ కవయిత్రి డా.కె.గీత ప్రారంభించారు. ఇది ప్రతి నెలా 10వ తేదీన క్రమం తప్పకుండా అంతర్జాలంలో వెలువడుతుంది. ఈ పత్రిక అంతర్జాతీయ స్థాయిలో స్త్రీలకు సంబంధించిన సాహిత్యం, సంగీతం, ఇంటర్వ్యూలు, పరిశోధనలు మొదలైన అనేక అంశాల్ని పరిచయం చేస్తుంది. తెలుగు, ఆంగ్ల భాషల్లో ప్రచురితమౌతుంది.

Scanned with ACE Scanner

ఈ-తెలుగు పత్రిక: ఎలక్ట్రానిక్ త్రైమాసిక తెలుగు సాహిత్య పత్రికగా ప్రొఫెసర్ బి. భాస్కరరావు సంపాదకత్వంలో ఈ-తెలుగు పత్రిక తొలి సంచిక 1998 డిసెంబర్లో వెలువడింది.

హాస్యం. కామ్: అంతర్జాల తొలి తెలుగు హాస్యరస వారపత్రిక "హాస్యం. కామ్" ప్రథమ సంచిక 2005 సెప్టెంబర్ 8 నాడు ప్రత్యేక సంచికగా వెలువడింది. సంపాదకుడి పేరు రావూరి గణేష్. గౌరవ సంపాదకుడు - మల్లాది వేంకటకృష్ణమూర్తి. వందలాది సంచికలతో ఇది అంతర్జాలంలో అలరారుతోంది.

పొద్దు: "పొద్దు" పేరుతో 2006 నవంబర్లో అంతర్జాలంలో ఒక తెలుగు సాహిత్య పత్రిక మొదలైంది. దీని సంపాదక వర్గం-తుమ్మల శిరీష కుమార్, రానారె, స్వాతి కుమారి, చివెన్, భారతి. విభిన్న వినూత్న పత్రికగా, తనదైన ప్రత్యేక శైలితో, సమాజ అంతరాలను తొలగించే ప్రయత్నంలో భాగంగా సంప్రదాయ కట్టుబాట్లను కాదని, ఆధునికత దిశగా "పొద్దు" ముందుకు సాగుతోంది.

కౌముది: తెలుగు సాహిత్య మాస పత్రికగా అంతర్జాలంలో "కౌముది" 2007 జనవరిలో ప్రారంభమైంది. కౌముది" అంటే వెన్నెల అని అర్థం. కిరణ్ ప్రభ సంపాదకత్వంలో నెటిజన్ల ముంగిట్లోకి ఈ పత్రిక నిజంగానే సాహితీ వెన్నెలను తీసుకొచ్చింది.

తెలుగు సాహిత్య వేదిక: 2007 ఫిబ్రవరి నెలలో మొదలైన మరొక అంతర్జాల పత్రిక తెలుగు సాహిత్య వేదిక.

ప్రాణహిత: 2007 జులై నెలలో ప్రారంభమైన అంతర్జాల తెలుగు సాహిత్య పత్రిక ప్రాణహిత. గోదావరినదికి ఉపనదైన "ప్రాణహిత" పేరుతో తెలుగు ప్రజల ఆశలకు, ఆశయాలకు, కోర్కెలకు ప్రతిరూపంగా ఉన్న పత్రిక ఇది. తెలంగాణా అస్తిత్వాన్ని ఒక వైపు, ప్రపంచీకరణ వ్యతిరేకతను ఇంకో వైపు, కుల వ్యవస్థ రద్దు చేయాలని మరోవైపు ప్రకటిస్తున్న పత్రిక ఇది.

అరవై నాలుగు కళలు.కామ్: 2010 నవంబర్ నెలలో 'అరవైనాలుగు కళలు.కామ్' అనే అంతర్జాల తెలుగు పత్రిక మొదలైంది. కళలతో పాటు సాహిత్య, సామాజిక సేవలను కూడా ఈ పత్రిక అందిస్తోంది.

మాలిక: 'మాలిక' పత్రిక 2011 ఫిబ్రవరిలో త్రైమాసిక పత్రికగా ప్రారంభమై కొంత కాలానికి ద్వైమాసిక పత్రికగా మారింది. మట్టిలో ఉన్న మాణిక్యాలను వెలికి తీయటం ఈ పత్రిక లక్ష్యం. దీని ప్రధాన సంపాదకులు జ్యోతి వలబోజు.

శిరా కదంబం: 'శిరా కదంబం" అంతర్జాల పత్రిక 2011 ఆగస్టులో మొదలైంది. దీని సంపాదకుడు శిష్టా రామచంద్రరావు.

వాకిలి (http://www.vaakili.com)

చీకట్లను జయించడమే లక్ష్యంగా "వాకిలి" మాస పత్రిక తొలిసారిగా 2013 జనవరిలో వెలువడింది. రవి వీరెల్లి సంపాదకుడు.

సారంగ: "సారంగ" పత్రిక 2013 మార్చి నెలలో అంతర్జాలంలో మొదలైంది.

గో తెలుగు.కామ్: ఈ అంతర్జాల పత్రిక 2013 ఏప్రిల్ 12న ప్రారంభమైంది.

యామిని.కామ్: ఇది పత్రిక పక్ష పత్రికగా 2015 మార్చిలో అంతర్జాలంలో ప్రారంభమయింది.

భూమిక: "భూమిక" పత్రిక 1993 జనవరి నెల నుంచి అచ్చు పత్రికగా వస్తోంది. 2006 నవంబర్ నెల సంచిక నుంచి అంతర్జాలంలో అందుబాటులోకి వచ్చింది. మహిళా చైతన్యం కోసం ఉద్యమిస్తున్న పత్రికిది.

Scanned with ACE Scanner

విహంగ: విహంగ మహిళా సాహిత్య పత్రిక 2011లో తొలిసారిగా అంతర్జాలంలో మొదలైంది. 2012లో ISSN గుర్తింపు పొందింది. ఈ పత్రిక సంపాదకురాలు డా॥ పుట్ల హేమలత, సంపాదక వర్గ సభ్యులు కాత్యాయనీ విద్మహే, కె. ఆశాజ్యోతి, చల్లపల్లి స్వరూపరాణి,

జాజుల గౌరి, కుప్పిలి పద్మ, మెర్సీ మార్గరేట్.

వనితా మాలిక: వనితా మాలిక మహిళా సాహిత్య పత్రిక అంతర్జాలంలో 2011 జనవరి 13న మొదలైంది. అనివార్యకారణాల వల్ల 2011 ఆగస్టు సంచికతో ఆగిపోయింది. "మాతృక" పేరుతో 1991లో అంతర్జాలంలో మొదలైంది. మొదట త్రైమాసికగా ఉండి, ఆ తరువాత ద్వైమాసిక పత్రికగా మారింది. కొన్ని కారణాల వలన కొంత కాలం ఆగిపోయినప్పటికీ, మళ్ళీ 2015 ఫిబ్రవరి 15న మొదలైంది.

ఇంకా "తెలంగాణా సోయి" పేరుతో ఒక పత్రిక డిసెంబర్ 2016లో మొదలైంది. ప్రచురణ కర్త నందిని సిధారెడ్డి. కోటి రతనాల వీణ తెలంగాణా అంటూ తెలంగాణా కొరకు ఈ పత్రిక ఎంతగానో కృషి చేసింది. "తెలంగాణ టైమ్స్' 2006 అక్టోబర్లో మొదలైంది. మార్చి 2008 వరకు నడిచింది. ప్రస్తుతం ఈ పత్రిక వెబ్లో లేదు. "కొత్తపల్లి.ఇన్" పత్రిక అంతర్జాలంలో 2008 ఏప్రిల్లో మొదలైంది. అంతర్జాలంలో బాల సాహిత్యం లేని లోటును ఇది తీరుస్తోంది. "జాబిల్లి' పత్రిక మొదటి సంచిక 2009 మే లో వచ్చింది. శివ బండారు సంపాదకుడు. ఇది బాల సాహిత్య పత్రిక. 'బాల వికాస్. వెబ్నోడ్. ఇన్' అంతర్జాల పత్రిక 2013 ఫిబ్రవరి 7న ప్రారంభమైంది. "సుజన రంజని' మాస పత్రిక 2004 జనవరిలో మొదలైంది. "తానా పత్రిక' 2006 నవంబర్లో మొదలైంది. "ఆంధ్రా హెడ్లైన్స్. కామ్ హంసిని' పత్రిక 2010 నవంబర్ 18న మొదలైంది.

ఈ విధంగా ఎన్నో పత్రికలు ప్రపంచవ్యాప్తంగా తెలుగు సాహిత్య ప్రియులను అలరిస్తున్నాయి. ఈ పత్రికల్లో కథలు, కవితలు, నవలలు, నాటికలు, అనువాదాలు, సాహిత్య ఇంటర్వ్యూలు వంటి ఎన్నో ప్రక్రియలు ఉన్నాయి. మహిళ, ప్రాంతీయ, దళిత, మైనారిటీ వంటి వాదాలకు ఈ పత్రికల్లో చోటు లభిస్తోంది.

**తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్** (www.telugubookofrecords.com). ఒక రాష్ట్రానికి, ఒక భాషకు సంబంధించి, తెలుగు ఔన్నత్యాన్ని ఈ ప్రపంచానికి తెలియజేసే తొలిప్రక్రియ. ప్రపంచంలోని నివాస, ప్రవాస ఆంధ్రుల ప్రతిభలను వెలికితీసి వారికొక వేదిక, గుర్తింపును కల్పించడం దీని ముఖ్యోద్దేశం. ఈ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ కి ప్రతి తెలుగువాడు దరఖాస్తు చేసుకోవచ్చు. జాతీయ, అంతర్జాతీయ రికార్డులతో గౌరవిస్తూ సముచిత రీతిన సత్కరిస్తూ ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తారు. ముఖ్యంగా తెలుగువారి తెలివితేటలను రానున్న తరాలకు తెలియజేసేవిధంగా తెలుగు సంప్రదాయం భారతీయ లలితకళలు, తెలుగు కట్టూబొట్టు, తెలుగుతనానికి సంబంధించిన వాటికి ప్రాధాన్యత ఇస్తారు. దేశ విదేశాలలో వున్న తెలుగువారిని కలుపుకొని ఆయా ప్రాంతాల తెలుగు వారితో కలిసి ఈ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ నడపబడుతుంది. ఏ ప్రాంతంలో జరిగిన రికార్డ్స్ కు ఆ ప్రాంతంలో వున్న తెలుగు సంస్థల సలహాలు, సహకారం తీసుకుంటారు.

Scanned with ACE Scanner

## తెలుగు వికీపీడియా

తెలుగు వికీపీడియా (తెవికీ) 2003 డిసెంబరు 10 న ఆవిర్భవించింది. స్వచ్ఛందంగా ఎవరికి వారు తమకు తెలిసిన సమాచారాన్ని లిఖిత ఆధారాలతో ఒక చోట చేర్చగలగటం, మార్చగలగటం అనే ఊహకు రూపమే ఇది. ప్రారంభకులు వెన్న నాగార్జున అయినా దీనిలో చాలామంది సభ్యులై అభివృద్ధి పథంలో నడిపించారు. తెలుగు వికీపీడియా మొదటిపేజీ వివిధ రకాల శీర్షికలతో అందరినీ ఆకట్టుకొనేటట్లుగా ఉంటుంది. తెలుగు వికీపీడియాలో ఉన్న మంచి వ్యాసాలను వెలికితీసి, పదిమందికీ చూపించాలనే లక్ష్యంతో విశేష వ్యాసం అనే శీర్షికతో అప్పుడప్పుడు మొదటిపేజీలో మంచి వ్యాసాన్ని ప్రదర్శించేవారు. 2005 నవంబరు 14న గోదావరి వ్యాసంతో విశేష వ్యాసాల పరంపర మొదలైంది. ఈ ప్రక్రియ 2007 జూన్ లో (23 వ వారం) మొదటిసారి 'సుడోకు' తో "ఈ వారపు వ్యాసాలు"గా మారింది. 2011లో ఆంగ్ల వికీపీడియా దశాబ్ది ఉత్సవాలు హైదరాబాదులో జరిగాయి. దానిలో క్రియాశీలంగా ఉన్న ఎక్కువ మంది తెలుగు వికీ సభ్యులు ముఖాముఖిగా కలుసుకొని వివిధ అంశాలపై చర్చించి వికీపీడియాలో అనేక మార్పులతో పాటు ఆధునిక స్మార్ట్ ఫోన్లకు కూడా తెలుగు వికీపీడియాను అందుబాటులోకి తీసుకొచ్చారు.

వికీపీడియా సంస్థాగత రూపంలో సాధారణ సభ్యులతో పాటు సభ్యులు ఎన్నుకున్న నిర్వాహకులు, అధికారులు ఉంటారు. కొత్త సభ్యులకు వికీ గురించి నేర్చుకునేందుకు పాఠాలు, సహాయాలు, ప్రోత్సాహకాలు ఉంటాయి. 2011-2019 మధ్యకాలంలో వికీమీడియా భారతదేశం చాప్టర్, సిఐఎస్-ఎ2కే సంస్థలు వికీపీడియా అవగాహన సదస్సుల ద్వారా వికీపీడియాని అభివృద్ధి పరచటానికి సహాయం చేశాయి.

### తెవికీ సంస్థాగత స్వరూపం

తెలుగు వికీపీడియాలో 2019 డిసెంబరు వరకు గణాంకాల ప్రకారం 93 లక్షల పేజీ వీక్షణలు, 16 లక్షల నిర్దిష్ట పరికరాల ద్వారా జరుగుతున్నాయి. 2019 నవంబరులో కొత్తగా 243 మంది నమోదు కాగా, కనీసం ఐదు సవరణలు చేసే సభ్యులు 71 మంది వున్నారు. సభ్యత్వానికి ఎటువంటి షరతులు నిబంధనలు ఉండవు. వ్రాయాలన్న కుతూహలం, కొంత భాషా పరిజ్ఞానం మాత్రమే అర్హత. సభ్యత్వం లేకున్నా రచనలు, దిద్దుబాట్లు ఎవరైనా చేయవచ్చు. కొత్తగా చేరిన సభ్యులకు సహాయంగా సాంకేతిక వివరణలనూ, విధానాలనూ తెలుసుకొనే విధంగా సులభ శైలిలో వివరించిన పాఠాలు సభ్యులందరికి అందుబాటులో ఉంటాయి. మొదటి పేజీలో వీటికి లింకులు ఉంటాయి. లింకుల వెంట పయనిస్తూ రచనలను కొనసాగించవచ్చు. ఖాతా తెరచి పనిచేసే సభ్యులు చేసే దిద్దుబాట్లను గణాంకాలు చూపిస్తూ ఉంటాయి. సభ్యులు చర్చల్లోనూ పాల్గొనవచ్చు, సలహాలు, సహాయం తీసుకోవచ్చు, అందించనూ వచ్చు. ఆధారాలుంటే, అనంతమైన ఆకాశం నుండి మట్టి రేణువు వరకూ దేని గురించైనా ఏదైనా వ్రాయవచ్చు. అచ్చుతప్పులుంటే సరిదిద్ద వచ్చు. ప్రాజెక్టులుగా, వర్గాలుగా విడదీసి పనులు జరుగుతుంటాయి కనుక ఆసక్తి ఉన్న రంగంలో వ్రాసే వీలుంటుంది. విస్తారమైన సమాచారం ఉంటుంది కనుక చదివి తెలుసుకోనూ వచ్చు. సభ్యుల ఊహలకు ఇక్కడ తావులేదు. సమాచారానికి వాస్తవం, నిష్పాక్షికత ప్రధానం. ఇతర వికీపీడియాలనుండి నాణ్యతగల వ్యాసాలకు అనువాదాలను సమర్పించ వచ్చు. ఇతరుల రచనలను అనుమతి

SAS GOVT. DEGREE COLLEGE ★ NARSAPURAM, W.G.DI. ★

Scanned with ACE Scanner

SAS GOVT. DEGREE COLLEGE ... ANAPURAM, W.G.Dt.

లేకుండా ప్రచురించకూడదు. రచనలనే కాకుండా, బొమ్మలనూ (చిత్రం), ఛాయా చిత్రాలను అప్ లోడ్ చేయవచ్చు. అవి చట్టపరమైన ఇబ్బందులు కలిగించనివి అయి ఉండాలి. వాటిని వివిధ వ్యాసాలలో వివరణ చిత్రాలుగా వాడుకొనే వీలుంది. రచనలను తెలుగులోనే చేయాలి. ఇతర భాషాపదాల వాడుకను ప్రోత్సహించడం లేదు. అనివార్య కారణాలలో మాత్రమే ఇతరభాషా పదాలను వాడటానికి అనుమతి ఉంటుంది. సర్వజనీనమైన, సమాచార పూరితమైన, వాస్తవికమైన రచనలకు మాత్రమే తెలుగు వికీపీడియాలో స్థానం ఉంటుంది. అవాంఛనీయమైన రచనలను నిర్వాహకులు తొలగిస్తూ ఉంటారు. వారికి ఈ విషయంలో విశేష అధికారాలు ఉంటాయి. తొలగించడంతో పాటు సభ్యుల రచనలపై కొంతకాలం నిషేధం అమలవుతుంది. దుశ్చర్య, అవాంఛనీయమైన రచనలను నియంత్రించడానికి ఈ విధానాలు పాటిస్తుంటారు; శిక్షలు అమలు చేస్తుంటారు. తెవికీ నిర్వహణ కోసం తెవికీ సభ్యులలో కొందరిని నిర్వాహకులు, అధికారులుగా సభ్యులు ఎన్నుకుంటారు. తెలుగు వికీపీడియా చేసే కృషికి గుర్తింపుగా సభ్యులు ఒకరికి ఒకరు పతకాలు ప్రధానం చేస్తూ ఉంటారు. దిద్దుబాట్లు, కొన్ని ప్రాజక్టులలో సాధించిన విశేష కృషి, ఉపయోగకరమైన విషయాల ఆధారంగా పతకాలు ఇచ్చి ప్రోత్సహిస్తుంటారు. ఈ పతకాలు ఇవ్వడానికి ప్రత్యేక అర్హతలు అవసరం లేదు. సభ్యులు ఎవరైనా ఎవరికైనా వారు గుర్తించిన సభ్యుల కృషికి తగినట్లు పతకాలు సమర్పించ వచ్చు.

## చర్చా పేజీ

వికీపీడియాలో ప్రతి పేజీకి ఒక చర్చాపేజి ఉంటుంది. వ్యాసానికి సంబంధించి ఆ చర్చాపేజీలో ఎవరైనా తమ అభిప్రాయాలు వెలిబుచ్చ వచ్చు; రచయిత నుండి సమాధానం పొందవచ్చు. వ్యాసంపై అభిప్రాయం వికీపీడియాలో జతచేయవచ్చు. సభ్యుని పేజీలో ఒక చర్చాపేజీ ఉంటుంది. దానిలో సభ్యునితో అనేక విషయాలపై చర్చించవచ్చు. అభినందనలు, ప్రశంసలు, నెనర్లు (ధన్యవాదాలు) కూడా అక్కడ చోటు చేసుకుంటూ ఉంటాయి.

రచ్చబండ: ఇది తెలుగు వికీపీడియా సభ్యుల అభిప్రాయవేదిక. సభ్యులందరి సలహాలూ, సంప్రదింపులూ, సందేహాలూ ఇక్కడ చోటు చేసుకుంటాయి. తెవికీ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలకు ఇది ప్రధానమైన స్థానం.

## తెలుగు వికీపీడియా అభివృద్ధి

2003 డిసెంబరులో ప్రారంభమైన తెవికీలో (తెలుగు వికీపీడియా) 2004 ఆగష్టు వరకూ ఒక్క వ్యాసం కూడా నమోదు కాలేదు. తరువాతి ప్రయత్నాలలో ఒక భాగంగా వెన్న నాగార్జున రచ్చబండ వంటి తెలుగు సమాచార సమూహాలలో వికీపీడియా గురించి ప్రచారం చేయడం ప్రారంభించాడు. ఆయన ప్రయత్న ఫలితంగా రావు వేమూరి, కట్టా మూర్తి లాంటి విద్యాధికులు స్పందించారు. అయ్యలరాజు నారాయణామాత్యుడు రచించిన 'హంసవింశతి గ్రంథం', ఆముక్తమాల్యదలో రాయలవారు వర్ణించిన ఊరగాయ రుచుల ఆధారంగా రాసిన 'ఊరగాయ వ్యాసం' వాడుకరులను తెలుగు వికీపీడియా వైపు అడుగులు వేసేలా చేసింది. ఆ తరువాత వాకా కిరణ్, చావా కిరణ్, వైజా సత్య, మాకినేని ప్రదీప్ మొదలైన వారి విశేష కృషితో మరింత వికీపీడియా మరింత ముందుకు సాగింది.

2005 జూలైలో వైజా సత్య చదువరి కృషితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలు, మండలాల గురించిన సమాచారం తెలుగులో చూసుకోగలిగే అవకాశం పాఠకులకు కలిగింది. వికీపీడియాలో ఆటోమేటిక్

Scanned with ACE Scanner

ప్రోగ్రాం స్క్రిప్ట్ లను తయారుచేసి మ్యాపులతో పేజీలను సిద్ధం చేయడంలో మాకినేని ప్రదీప్ కృషి గుర్తించదగింది. 2005 సెప్టెంబరులో 'విశేషవ్యాసం', 'మీకు తెలుసా', 'చరిత్రలో ఈ రోజు' శీర్షికలు వికీపీడియాలో ప్రారంభమయ్యాయి. ఆ తరువాత వీవెన్ కృషితో తెవికీ రూపురేఖలు సుందరంగా తయారయ్యాయి. బ్లాగర్ల సాయంతో నైజాసత్యతో చేతులు కలిపిన కాజా సుధాకరబాబు, చిట్టెల్ల కామేశ్వరరావు, దాట్ల శ్రీనివాస్, నవీన్ మొదలైనవారి కృషితో 'తెలుగు చిత్రరంగ వ్యాసాలు' మొదలయ్యాయి. బ్లాగేశ్వరుడు, విశ్వనాథ్, పుణ్యక్షేత్రాల వ్యాసాలను రూపొందించడంలో కృషి చేశారు. రాజశేఖర్, వందన శేషగిరిరావు వంటి వైద్యులు, వ్యాధులు, మానవశరీరం వంటి వ్యాసాలలో తమవంతు కృషి అందించారు. చంద్రకాంత రావు కృషి ఆర్థిక శాస్త్రం, క్రీడారంగం వ్యాసాలను అందించడానికి దోహదమైంది. విక్షనరీలో విశేషంగా కృషి చేసిన టి.సుజాత తెవికీలో కూడా ప్రపంచ ప్రసిద్ధ నగరాలు, వంటకాల వ్యాసాలపై కృషి చేశారు. చిట్కాలు, ప్రకటనలపై దేవా, ఇస్లాం, ఉర్దూ భాష వివరాలపై అహ్మద్ నిసార్ కృషి చేశారు. 2007 జూన్ లో 'ఈ వారం వ్యాసం శీర్షిక', 'అక్టోబరులో ఈ వారపు బొమ్మ' శీర్షిక ప్రారంభమయ్యాయి. కాసుబాబు ఈ శీర్షికలను దాదాపు ఐదేళ్లు ఒక్కడే నిర్వహించడం విశేషం. వీటిని కొంత కాలం అర్జున కొనసాగించగా, 2013 నుండి ప్రధానంగా కె. వెంకట రమణ, రవి చంద్ర నిర్వహిస్తున్నారు.

